క్లుప్తంగా

నేడు తెట్టంగిలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ

వీరఘట్టం: మండలంలోని తెట్టంగి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించనున్నట్టు పాలకొండ ఏఎంసీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.20 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

సవర భాషను అభివృద్ధి చేయాలి


మాట్లాడుతున్న ఏవైఎస్ డైరెక్టర్ కామేశ్వరరావు

సీతంపేట: సవర భాషను అభివృద్ధి చేయాలని ఏవైఎస్ డైరెక్టర్ కె.కామేశ్వరరావు తెలిపారు. మండలంలోని నౌగూడ గ్రామంలో సవర భాష, లిపి, సాంస్కృతిక పరిరక్షణ, అభివృద్ధిపై సవర విద్యార్థులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని భాషలు నేర్చుకుని అందరినీ గౌరవిద్దాం అన్నారు. విద్యాభివృద్ధి, ఉద్యోగవకాశాలపై చర్చించారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వీరఘట్టం: ఓటు హక్కు వినియోగించుకునే ప్రతీ ఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని వీరఘట్టం మేజరు పంచాయతీ ఈఓ రామచంద్రరావు సూచించారు. స్థానిక సీబీయం వీధి పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు ఈవీఎంలలో ఏ విధంగా ఓటు వేయాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

కొత్త పింఛన్ల పంపిణీ


కొత్త పింఛన్లు అందజేస్తున్న జేసీఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సర్పంచ్ ప్రభాకర్

భామిని: మండలంలోని బాలేరు సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుకను జేసీఎస్ మండల కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, సర్పంచ్ జామి ప్రభాకర్ శుక్రవారం అందజేశారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పెంచిన రూ.3వేలు పెన్షన్ డబ్బులు అందించారు. కొత్త పింఛన్‌దారులు జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకుడు రొక్కం రామారావు, కార్యదర్శి సత్యవతి, వలంటీర్లు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత పాలకొండ

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి రావికంటిపేటలో గత రెండు రోజులుగా వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సంక్రాంతి సంబరాలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. ఈ పోటీల్లో 16 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. 32 లీగుల్లో 8 టీమ్‌లు నాకౌట్‌కు చేరుకున్నాయి. నాకౌట్ మ్యాచుల్లో వీరఘట్టం జట్టుపై పాలకొండ, నరసన్నపేట జట్టుపై పొందూరు, బహడపల్లిపై సింగుపురం, గురవాంపై జీఎం పల్లి విజయం సాధించాయి. తదుపరి మొదటి సెమీస్‌లో సింగుపురంపై జీఎం పల్లి విజయం సాధించింది. మరో సెమీస్‌లో నరసన్నపేటపై పాలకొండ విజయం సాధించాయి. మెగా ఫైనల్స్‌లో పాలకొండ విజేతగా నిలిచింది. విజేతకు చింతాడ రవికుమార్ చేతులమీదుగా రూ.50వేలు నగదు బహుమతిని అందజేశారు. రన్నర్‌గా నిలిచిన జీఎం పల్లి టీమ్‌కు రూ.40 వేలు నగదుతో పాటు కప్ అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం సమకూరుతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొని రాణించాలని అన్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.

ఉపాధి ఫీల్డ్‌అసిస్టెంట్‌గా గౌరి నియామకం

సీతానగరం: మండలంలోని లక్ష్మీపురం గ్రామ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమితురాలైన కలిశెట్టి గౌరి వేతనదారులకు ఉపాధి పనులు కల్పించి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమెకు ఫీల్డ్ అసిస్టెంట్ నియామక ఉత్తర్వుల కాపీని సర్పంచ్ టి.సత్యవతి, ఎంపీటీసీ టి.పార్వతమ్మల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ చప్ప సురేష్‌కుమార్, టి.వెంకటరమణ పాల్గొన్నారు.


జియ్యమ్మవలస: క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించిన బిత్రపాడు జట్టు


వీరఘట్టం హైస్కూల్ వద్ద కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు


భామిని: పోటాపోటీగా సాగుతున్న ఖోఖో

● ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

ఆడుదాం.. ఆంధ్రా పోటీలు శుక్రవారం పలుచోట్ల ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో క్రీడల్లో పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. – సాక్షి నెట్‌వర్క్


గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ మైదానంలో ఆడుదాం ఆంధ్రాలో 3వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ప్రజారోగ్య రక్షణే లక్ష్యం

పాలకొండ రూరల్: ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం రెండవ విడత ప్రారంభించిందని చిన మంగళాపురం సర్పంచ్ గోగుల కల్యాణి అన్నారు. శుక్రవారం చిన మంగళాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు దగ్గరుండి వైద్య సేవలు అందించేలా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి కట్టుబడి అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా ఆరోగ్యశ్రీ, సురక్ష కార్యక్రమాల ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రజల సంతోషాన్ని దృష్టిలో పెట్టుకుని అమలవుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలన్నారు. రానున్న రోజుల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు బంకి లక్ష్మణమూర్తి, ఎంపీడీఓ దొంక త్రినాథులు, అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వి.కమల్‌నాథ్, ఈఓపీఆర్‌డీ సూర్యనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులున్నారు.


గరుగుబిల్లి: వైద్య శిబిరంలో అందుతున్న సేవలపై ఆరా తీస్తున్న ఎంపీపీ

150 మంది వైద్య తనిఖీలు

వీరఘట్టం: మండలంలోని కత్తులకవిటిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 150 మందికి వైద్య తనిఖీలు చేసినట్టు ఎంపీడీఓ డి.శ్వేత తెలిపారు. స్థానిక వైద్యాధికారులతో పాటు స్పెషలిస్టు వైద్యులు పాల్గొనడంతో గ్రామస్తులు వైద్య శిబిరానికి పోటెత్తారు.

గరుగుబిల్లిలో..


పాలకొండ రూరల్: చిన మంగళవాపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

గరుగుబిల్లి: ప్రజలందరికీ వారి ఇళ్ల వద్దనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా వైద్య సేవలను అందించి ఆరోగ్య భద్రతను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు. మండలంలోని నాగూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు వైద్యులు రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కె.శిరీష, నాయకులు వెంకటనాయుడు, అచ్యుతరావు, వైద్యులు అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.


వీరఘట్టం: కత్తులకవిటిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

సొంతూళ్లకు వెళ్లేవారు తస్మాత్...

పాలకొండ: పండగ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ చంద్రమౌళి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆటో ద్వారా ప్రచారం చేపడుతున్నామని తెలిపారు. పండగ సమయంలో ఊరు వెళ్లేవారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే బంగారం, నగదు వంటి విలువైన వస్తువులను తమతో పాటు తీసుకువెళ్లాలని తెలిపారు. తమ కాలనీల్లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల కోసం పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆయనతో పాటు ఎస్ఐ ప్రశాంత్ కుమార్ ఉన్నారు.


ప్రచార ఆటోను ప్రారంభిస్తున్న సీఐ, పోలీసు సిబ్బంది

రైతు సంక్షేమమే ధ్యేయం

పాలకొండ రూరల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ శాఖ అధికారులు విధులు నిర్వహించాలని వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాష్ అన్నారు. స్థానిక ఏఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రణస్థలం రాంబాబు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సీజన్‌లో ధాన్యం సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకూ సేకరించిన ధాన్యం, సంబంధిత రైతులకు అందించిన బిల్లులపై ఆర్‌బీకేలా వారీగా వ్యసాయ శాఖ ఏడీ రత్నకుమారి సలహా మండలి దృష్టికి తీసుకువచ్చారు. ఏఓ ఎన్ని వాహిని రైతుల సందేహాలకు సమాధానాలు అందించారు. క్షేత్ర స్థాయిలో ఆర్‌బీకే సిబ్బంది అందుబాట్లో ఉంటూ శతశాతం ధాన్యం సేకరణ పూర్తి చేయాలని, రబీ సీజన్ ప్రణాళిక ప్రాప్తికి అన్నదాతలకు సలహాలు, రాయితీపై ప్రభుత్వం సమకూరుస్తున్న విత్తనాలు, ఎరువుల అందించేలా చూడాలని సభ్యులు ఎస్.శేఖర్, బలగ మన్మథరావు, శ్యామ్, సుధాకర్ తదితరులు అధికారులకు సూచించారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారిణి

గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన

పాలకొండ రూరల్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వైస్ ఎంపీపీ వాకముడి అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అంపిలి గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సహచర ప్రజాప్రతినిధులతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ సమకూర్చిన సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్, పొలిటికల్, హిస్టరీ పుస్తకాలను పరిశీలించారు. యువత, నిరుద్యోగులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. జగనన్న ప్రభుత్వం విద్యార్థులు, యువత కోసం సచివాయలంలో ఈ తరహా పుస్తక నిక్షేపాలను అందుబాట్లోకి తీసుకురావటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచు లోలుగు విశ్వేశ్వరరావు, అన్నవరం సర్పంచు గరవ రాజశేఖరం, మాజీ ఏఎంసీ చైర్మన్ చింత సంఘం నాయుడు, సచివాలయం సెక్రటరీ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.


గంథాలయంలో పుస్తకాలను తిలకిస్తున్న వైస్ ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు

పాలకొండ రూరల్: పండగల నేపథ్యంలో గ్రామాల్లో సందడి మొదలైంది. ఈ క్రమంలో బంధువులు స్వగ్రామాలకు చేరుకుంటున్న తరుణంలో ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మండలంలో అట్టలి, వాటపాగు, లుంబూరు, ఓని తదితర గ్రామాల్లో డ్రైనేజీల్లో, వీధి కూడళ్ల వద్ద పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను యంత్రాల సహాయంతో తొలిగించే కార్యక్రమాలు శుక్రవారం చేపట్టారు. ఆయా గ్రామాల సర్పంచులు కనుమల సంధ్యారాణి, వి.రాజారావు, తిర్లంగి ఉపేంద్రకుమార్, కె.రవణమ్మ, సచివాలయ సిబ్బంది పనులను పర్యవేక్షించారు.


అట్టలిలో యంత్రాల సహాయంతో పూడికలు తీయిస్తున్న సచివాలయ అధికారులు

ఉపాధి పనులకు ఆటంకం కలిగించొద్దు

భామిని: గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం పనులకు సామాజిక తనిఖీల పేరిట ఎటువంటి ఆటంకాలు కల్పించడం, ఉపాధి సిబ్బందికి ఇబ్బందులకు గురి చేయడం తగదని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం కోరారు. మండల కేంద్రంలో పార్వతీపురం మన్యం జిల్లా డ్వామా పీడీ రామచంద్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో వారు మాట్లాడారు. సోషల్ ఆడిట్ నిర్వహించేటప్పుడు వేతనదారుల అవసరాలు గుర్తించాలన్నారు. రోడ్డు పక్క నాటిన మొక్కలు, పంటలు వేసిన తరువాత భూమి అభివృద్ధి పనులు ఎలా కనిపిస్తాయని పార్టీ అధ్యక్షుడు తోట సింహాచలం, జిల్లా ఉపాధ్యక్షుడు కొవ్వాడ చిరంజీవులు అన్నారు. దీనిపై డ్వామా పీడీ స్పందిస్తూ సోషల్ ఆడిట్ డీఆర్‌పీల తీరుపై మండిపడ్డారు. కొరమలో వేతనదారుల అడిగిన మేరకు పనులు కేటాయింపు చేయడం లేదనే ఫిర్యాదుపై విచారణ జరిపారు. వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజ్జి మోహన బాబు, జేసీఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, సర్పంచ్ మాట్లాడారు. ఉపాధి ఏపీడీ శ్రీహరిరావు, ఎంపీడీఓ ఉమామహేశ్వరి, ఏపీఓ తులసీదాస్, ఉపాధి సిబ్బంది, డీఆర్‌పీలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.


ప్రజావేదికలో మాట్లాడుతున్న తోట సింహాచలం చిత్రంలో డ్వామా పీడీ రామచంద్రరావు

కిటకిటలాడిన వారపు సంత

మక్కువ: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వారపు సంత కిటకిటలాడింది. సంక్రాంతి పండగకు ముందు సంత జరగడంతో గిరిశిఖర గ్రామాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో సంతకు చేరుకుని అటవీ ఉత్పత్తులను విక్రయించడంతో పాటు వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. అలాగే మైదాన ప్రాంతాల నుంచి ప్రజలు సంతకు చేరుకోవడంతో సంత కళకళలాడింది.

బలిజిపేటలో ట్రాఫిక్ సమస్య


ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య

బలిజిపేట: బలిజిపేట ప్రధాన రహదారిలో ఉన్నత పాఠశాల నుంచి చిలకలపల్లి రహదారిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. పండగ రోజులు కావడంతో జనసంచారం ఎక్కువవై వాహనాల రాకపోకలు అదే మార్గం గుండా వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా మిల్లులకు ధాన్యం తరలించే వాహనాలు, పెద్ద లారీలు ఇదే రహదారిపై నుంచి రావడంతో పక్కకు తప్పుకోవడానికి పాదచారులకు మార్గం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బజారులో రెండు పెద్ద పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునేందుకు వీలులేకుండా పోతోందని దీనివల్ల ఎంతో ఇబ్బందిగా ఉంటోందని ప్రజలు చెబుతున్నారు. పండగ రోజుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీస్‌శాఖ చూడాలని కోరుతున్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన

వీరఘట్టం: ఓటు హక్కు వినియోగించుకునే ప్రతీ ఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని వీరఘట్టం మేజరు పంచాయతీ ఈఓ రామచంద్రరావు సూచించారు. స్థానిక సీబీయం వీధి పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు ఈవీఎంలలో ఏ విధంగా ఓటు వేయాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఆశాజనకంగా అపరాల సాగు


గరుగుబిల్లిలో వేసిన పెసర పంట

గరుగుబిల్లి: మండలంలోని పలు గ్రామాలలో పెసర, మినుము తదితర పంటలను పండించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్ వరి పంట కోతలు చేసిన తరువాత పెసర, మినుము పంటలను వేస్తారు. ఈ ఏడాది వరి కోతలు కోసిన తరువాత వాతావరణం అనుకూలంగా ఉండటంతో పెసర, మినుములు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న మంచు కారణంగా అపరాల పంటలకు పేనుబంక, రసం పీల్చు పురుగులు ఆశిస్తున్నాయని రైతులు చెబుతున్నారు.

దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ మందును ఒక లీటరు నీటిలో 2.5 ఎంఎల్ మందును కలిపి పిచికారీ చేయాలని వ్యవసాయాధికారి ఆర్.విజయ భారతి తెలిపారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

గరుగుబిల్లి: మండలంలోని గరుగుబిల్లి, పెద్దూరు, బీవీ పురం గ్రామాలలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నారు. పశు వైద్యాధికారి ఎస్.సురేష్‌కుమార్ పర్యవేక్షణలో ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలోని పశువైద్య సిబ్బంది టీకాలను శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకా ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దూరులో గాలికుంటు టీకాలు వేస్తున్న సిబ్బంది

పందాలు వద్దు.. సంప్రదాయ క్రీడలే ముద్దు


సీఐ సత్యనారాయణ

గుమ్మలక్ష్మీపురం: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడి, గొర్రె పందాలు వద్దని సంప్రదాయ క్రీడలే ముద్దని ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామాల్లోని యువతీ యువకులు రంగవల్లులు, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించుకోవాలే తప్ప పేకాట, కోడి, గొర్రె పందాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ఎల్విన్‌పేట, నీలకంఠాపురం, కురుపాం పోలీస్‌స్టేషన్ల పరిధిలో తమ సిబ్బందితో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రామ పరిధిలోనైనా ఇటువంటి పందాలకు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. పండగ సరదాల పేరుతో వాహనాలను పరిమితికి మించిన వేగంతో నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, పట్టుబడితే చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని బలంగా విశ్వసించిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. నేటి యువత దీన్ని గుర్తించి స్వామి వివేకానంద మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


వీరఘట్టం: చిట్టపులివలస పాఠశాలలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులు


కురుపాం: స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్ట్స్ సంస్థ సభ్యులు


పాలకొండ: వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు